ప్రజాశక్తి

Vol. 2, no. 58

(Mar. 3, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 58

(Mar. 3, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 3—3—47 సోమవారం [సంచిక 58

మదరాసు ఆర్డినెన్సు బిల్లు

సెలెక్టు కమిటీకి పంపారు

మదరాసు, మార్చి 1

మదరాసు ఆర్డినెన్సు బిల్లును ఈ రోజు సాయంత్రం ప్రత్యేక సమావేశంలో ప్రధాని అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు.

బిల్లును సెలెక్టుకమిటీకి పంపేందుకు అసెంబ్లీ అనుమతించింది. (వివరాలు రేపు)

రీవా సంస్థానంలో కాల్పులు

ఒకని మరణం, పలువురికి గాయాలు

[illegible]

బిద్వార్ అనే గ్రామంవద్ద రీవా సంస్థాన పోలీసులు ప్రజలపై లాఠీచార్జీలు, తుపాకి కాల్పులు [illegible] వానికి ఫలితంగా ఒకరు మరణించి, చాలమంది [illegible] తెలుస్తూంది.

ధాన్య సేకరణకు అడ్డం వస్తున్నారనే [illegible] ప్రజా నాయకులను అరెస్టుచేయగా ప్రజలు [illegible] పెట్టాలని ఆందోళనచేశారు. దానిమీద పోలీసులు కాల్పులు.

వ్యవసాయ ఆదాయపన్ను

పెట్రోలు వినోదాల పన్నుల హెచ్చింపు

అనామతులో ఉన్న ప్రణాళికలు

మదరాసు బడ్జెట్‌పై ప్రధాని వివరణ

మదరాసు, మార్చి 1

మదరాసు శాసనసభలో ప్రధాని ప్రకాశంగారు 1947 - 48 బడ్జెటును ప్రవేశపెట్టారు. ఆదాయం రు. 49,73 లక్షల 38 వేలు. ఖర్చు 49,72లక్షల 81వేలు,మిగులు57వేలు.

ఈ బడ్జెటులో ముఖ్యాంశాలు : (1) వ్యవసాయాదాయంపై పన్ను - దీనివల్ల కోటి రూపాయలుఆదాయంవస్తుంది. (2) మోటార్ స్పిరిట్ పన్ను హెచ్చించారు. (3) వినోదాల పన్ను హెచ్చించారు. ప్రతి టిక్కెట్టు మీద దాని వెలలో మూడోవంతు పన్ను విధింపబడుతుంది. (4) మద్యనిషేధం మరి 8 జిల్లాలకు వ్యాపింపజేస్తారు. (5) బావులు త్రవ్వేందుకు సబ్సిడీలు ఇకమీదకూడ ఇస్తారు

ప్రధాని ఉపన్యాసం

బడ్జెటును ప్రవేశపెడుతూ ప్రధాని ఇలా ఉపన్యసించారు :

"ఈ సంవత్సరం — 1946 — 47 లెక్కలను గూర్చి వివరిస్తాను. 1946 లో వర్షాలు సరిగా పడడంవల్ల ఈ ఏడు ఆహారపరిస్థితి కొంత కుదుటపడుతుందని ఆశిస్తున్నాను.

ఉత్పత్తి - కొనుగోలుదారుల సహకార సంఘాలు

"ధాన్యసేకరణ పంపకాలు సక్రమంగా జరిగేందుకు 'ఉత్పత్తి - కొ. వి. గో. దా. గ్రామ సహకార సంఘాలు' ఏర్పరచాము. ఇందులో అందరూ చేరవీలున్నది. ఈ సంఘాలే వస్తుసేకరణ, పంపకాలు చేస్తాయి. ఈ ప్రణాళికను గూర్చి చాల విమర్శలున్నవని ప్రభుత్వానికి తెలుసు. ఈ విషయంలో ఒక సమగ్రమైన నివేదికను తయారు చేస్తున్నాము. ఎంతలాభం వచ్చినా ఈ సంఘాల ద్వారా జనానికందరికి లాభమనిగమనించాలి. ఇందులో మాటికి 6¼ వంతులు మాత్రమే డివిడెంగులు ఇవ్వవీలున్నది.

రేషనింగు

"రేషనింగు అన్ని పట్టణాలలోను, మలబారుజిల్లా అంతటను మరికొన్ని ప్రాంతాలలోను అమలులో ఉన్నది. మదరాసు పట్టణంలో నడచేరుకుని రేషనింగు 1947 సెప్టెంబరుదాక కొనసాగించవలెనని యుంచాము.

"గుడ్డ కరువుమూలంగాను, దొంగ వర్తకం మూలంగాను చాల చిక్కులు ఏర్పడినవి. అందుకని మిల్లుగుడ్డ రేషనింగు ఏర్పరచాము. గ్రామ జిల్లా కమిటీల నేర్పరచాము. టెక్స్టయిల్ కంట్రోలు బోర్డును పునర్నిర్మించాము. చేనేత గుడ్డ వర్తకంలో కూడ లాభం ఇంత తీసుకోవాలని నిబంధన చేశాము.

అధికోత్పత్తి

"అధికాహారోత్పత్తిక్రింద ఈ యేడు విత్తనాలు, ఎరువులు వగైరాలు సరఫరా చేశాము. బావులు త్రవ్వుకునేందుకు సబ్సిడీ లిచ్చాము. వీటికి రూ. 277 లక్షల 44 వేలు ఖర్చుఅవుతుందను కుంటున్నాము. ఇందులో సగం మద్రాసు ప్రభుత్వమూ, సగం కేంద్ర ప్రభుత్వమూ భరిస్తుంది. ఇందువల్ల దాపు లకు రివైజ్డు బడ్జెటులో రూ 38 లక్షల 72 వేలు ఖర్చు అవుతుంది."

"దొంగవర్తకం, సరఫరా జరిగా లేక పోవడంవల్ల వేరుశనగసందిని ప్రభుత్వం తీసుకుని గ్రామకమిటీద్వారా పంచింది. సైనిక కార్యాలయాల్లో మిగిలిన యంత్ర లనుకొని రైతులకు అద్దెకు, లేదా క్రయానికి ఇచ్చాము.

యుద్ధానంతర ప్రణాళికలు

"యుద్ధానంతర ప్రణాళికలలో ఆదాయం రాని కార్యక్రమాలకు భారత ప్రభుత్వం 'అడ్వాన్సు'లు ఇవ్వడానికి అంగీకరించింది. ఈయేడు ఈ ప్రణాళికలకు 11 కోట్ల 33 లక్షల 41 వేలు ఏర్పరచాము. కాని అనుకున్నంత అభివృద్ధి జరగ లేదు గనక, కేవలం 588 లక్షల 58 వేలు మాత్రమే రివైజ్డు బడ్జెటులో ఈయేడుకు ఖర్చయింది.

"ఖాదీ ప్రణాళికను కొనసాగించాము. గృహపరిశ్రమల అభివృద్ధికిఏర్పాట్లుచేశాము. ఈ గృహపరిశ్రమల ప్రణాళిక ఖర్చు 20 లక్షల 50 వేలు పెట్టుబడికి, రోజువారీ ఖర్చు 27 లక్షలు అవుతుందని అంచనా వేశాము.

"హరిజనోద్ధరణకు ప్రణాళికలు తీవ్రంగా ఆలోచిస్తున్నాము. అందుకు సవర్ణ హిందూ, ముస్లిం, హరిజనులు కలిసివుండే కాలనీలను ఏర్పరుస్తాము. ఈ ప్రణాళిక వివరాలు ఇంకా తయారుకాలేదు.

ప్రభుత్వ ఖర్చుల తగ్గింపు

"ప్రభుత్వ ఖర్చులు తగ్గించే విషయం ఆలోచించి సలహాలిచ్చేందుకు మంత్రుల కమిటీ నొకదానిని వేశాము. ఈఏడు ఆ కమిటీ ఎక్కువ పని చేయలేదు. వచ్చేయేడు పని పూర్తిచేస్తుందని ఆశిస్తున్నాము."

తర్వాత ప్రధాని ముందుబడ్జెటు అంచనాకు, రివైజ్డు బడ్జెటుకువున్న లెక్కల తేడాలను వివరించి, కొత్త సంవత్సరం బడ్జెటును గూర్చి ఇలా చెప్పారు:

బడ్జెట్ 1947-48

వ్యవసాయ ఆదాయంపై పన్ను

"ఈసారి బడ్జెటులో వ్యవసాయ ఆదాయపుపన్ను వేయడంవల్ల 1 కోటి రూపాయలు వస్తుంది. మద్యనిషేధం మూలంగాను, అభివృద్ధి ప్రణాళికలు మొదలైనవాటికయ్యే ఖర్చులవల్ల కొత్తపన్నులు వేయవలసి వస్తున్నది. వ్యవసాయాదాయంపై పన్ను గురించి ఈయేడు చట్టం చేయనున్నాము.

"అయిదువేలకు పైగా ఆదాయం వచ్చే వారిపైనే ఈపన్ను పడుతుంది. పన్నురేటు కూడ చాల తక్కువ. మొత్తం ఆదాయంలో అవసరమైన ఖర్చులు తీసివేసి నికరాదాయం పైనే పన్ను వేయబడుతుంది. ఇందుతో పాటు ఒకేరకమైన తక్కువ భూమిపన్ను రేటును నిర్ణయించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. భూమిపన్ను విధానాన్ని గురించి విచారణలు జరిపి, సంస్కరణలకు సలహా యివ్వవలసిందిగా ఒక ప్రత్యేకోద్యోగిని నియమించాము.

మోటారు పెట్రోలు పన్ను

"పెట్రోలు పన్ను 1947 ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి గాలనుకు ఒకటిన్నర అణానుండి 4 అణాలకు హెచ్చింపబడుతుంది. మిగత స్పిరిట్లమీద గాలనుకు 1¼ అణా విధింపబడుతుంది. (పూర్వం అర్ధణా ఉండేది.) ఇందుమూలంగా వచ్చేయేడు రూ. 85 లక్షలు ఆదాయం వస్తుంది.

వినోదాలపన్ను

"వినోదాల పన్ను ప్రతి టిక్కెట్టుమీద మూడోవంతు విధింపబడుతుంది. పూర్వమిది అనేకవిధాలుగా ఉండేది. ఇందులో పదోవంతు ఖర్చులకు ప్రభుత్వం తీసుకొని మిగతా స్థానిక పాలన సంస్థలకు ఇచ్చివేస్తుంది. ఇందువల్ల మొత్తం 42 లక్షల రూపాయలు వచ్చినా, రాష్ట్రప్రభుత్వానికి కేవలం 4 లక్షలే వస్తుంది 'వివరాల అంచనా సమయానికి రాకపోవడంవల్ల బడ్జెటులో దీనిని వేయ లేదు.

గుర్రప్పందాలరద్దు-మద్యనిషేధం

"గుర్రప్పందేలను రద్దుచేయనున్నాము. ఈరద్దు ఏప్రెల్ 1(1947)నుండి అమలులోకి వస్తుంది. ఇందుమూలంగా దాదాపు 18 లక్షల 47 వేల రూపాయలు ఆదాయం తగ్గుతుంది.

"మద్యనిషేధం ఇప్పటికి 8 జిల్లాలలోను, గ్రామాభివృద్ధి ప్రణాళిక అమలులోఉన్న ఫిర్కాలలోను అమలులో ఉంది. ఇందుతో 681 లక్షల ఆదాయం తగ్గుతుంది. అక్టోబరు నుండి మరి 8 జిల్లాలలో మద్యనిషేధం అమలుకు వస్తుంది. ఇందువల్ల రూ. 452 లక్షలు ఆదాయం తగ్గుతుంది.

అధికాహారోత్పత్తి

"అధికాహారోత్పత్తికార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం మరి అయిదేళ్ళవరకు గ్రాంటు ఇవ్వడానికిఒప్పుకుంది. ఇందుకు ఒక్కొక రాష్ట్రానికి ఉత్పత్తి గరిష్ఠప్రమాణాన్ని నిర్ణయించారు. ఈరాష్ట్రం వచ్చే అయిదేళ్ళలోను ఏటా 6¾ టన్నులు ఎక్కువ ఆహారధాన్యం పండించాలి.

"ఇందుకుగాను వ్యవసాయశాఖ డైరెక్టరు ఒక ప్రణాళికను తయారుచేశారు. అయిదేళ్ళకు మొత్తం అయ్యే ప్రణాళికకు రూ 7 కోట్ల 85 లక్షలవుతుందని అంచనా వేశారు. ఇందులో 1947-48 కి 1 కోటి 16 లక్షల ఖర్చు అంచనా వేయబడినది. ఈ ప్రణాళికలో చేయనున్నపనులు : కృత్రిమ ఎరువులు, పీటపనరులను బాగుపరచడం, ట్రాక్టర్లు మొదలైన యంత్రాలను ఇప్పించడం, యంత్రాలు మొదలైనవాటితో ఏరు తోడడానికి వసతులు కల్పించడం. వీటన్నిటిద్వారా రైతులకు సాయం చేయబడుతుంది. ఈ ప్రణాళిక తయారైందిగాని, ప్రభుత్వం ఆఖరు ఉత్తరువులింకా చేయలేదు. కాబట్టి ఇప్పుడున్న స్కీములకు మాత్రమే బడ్జెటులో ఏర్పాటు లున్నవి. బావులకు గ్రాంటులు యధాప్రకారం ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇందుకు రూ 75 లక్షలు ఉంచాము.

యుద్ధానంతర ప్రణాళికలు

"కేంద్రప్రభుత్వం 1947-48 నుండి ప్రతి రాష్ట్రప్రభుత్వానికి యుద్ధానంతర ప్రణాళికలకు పెట్టుబడిక్రింద విరాళం ఇవ్వ నిశ్చయించింది. 1947—48 కి వారి విరాళం రూ 12 లక్షల 95 వేలు బడ్జెటులో చేర్చాము.

(మిగతా 4 వ పేజీలో)

చైనాలో ఆర్థిక సంక్షోభం

అంతర్యుద్ధ విధానంపై తీవ్రఅసంతృప్తి

ప్రజల కళ్లు తుడ్వడానికి ప్రధాని తొలగింపు

నాన్‌కింగ్, మార్చి 1

యుద్ధం ముగిసిననాటినుండీ చైనాలో ఆర్థిక సంక్షోభం నానాటికీ తీవ్రమవుతూంది. కమ్యూనిస్టులపై అంతర్యుద్ధంకోసం ఆయుధాలు కొనడంలో కొమింటాంగు ప్రభుత్వం తన బంగారు నిల్వలను చాలా ఖర్చుచేసింది. బంగారు విలువ తరిగిపోవడంతో చైనా డాలరు విలువ నానాటికీ తగ్గిపో నారంభించింది. ఉదయం ఉన్న విలువ సాయంత్రంలోగా రెండు, మూడుపాళ్లు పడిపోయిన ఉదాహరణలు కూడా ఉన్నాయి. అమెరికా సాధారణ మాటు ఖరీదు 70 వేల డాలర్లు అయిందంటే, అక్కడి డాలర్ విలువ ఎంత పడిపోయిందో ఊహించుకోవచ్చు. దొంగనోట్లూ, నాణ్యాలు తయారుచేయకూడదంటూ ఛంగ్-కై-షేక్ ఎన్నోనిషేధపుటుత్తరువులు చేశారు. కాని, అసలు ప్రభుత్వ విధానంలో మార్పులేనిది ఈ ఉత్తరువులు నిష్ప్రయోజనమయాయి.

ఈ పరిస్థితులను అవకాశంగా తీసుకొని అమెరికను పెట్టుబడిదారులు, చైనాపరిశ్రమలను, చైనా మార్కెట్టును పూర్తిగ తమ గుప్పిట్లోకి తీసుకోసాగారు.

ప్రజల కళ్ళుతుడవడానికి ప్రధానిని తొలగించారు

ఈవిధంగా కమ్యూనిస్టులపై కక్షసాధించడంకోసం ఛంగ్-కై-షేక్ ప్రభుత్వం చైనాను అమెరికాకు అమ్మేస్తూంది. చైనా జాతీయ జీవనాన్ని శిథిలంచేసేస్తూంది. దీనితో, కొమింటాంగు నియంతృత్వం అంతరించాలనీ, ప్రజాపక్షాలతోకూడిన ప్రభుత్వం ఏర్పడాలనీ కమ్యూనిస్టుపార్టీ సాగిస్తున్న ఆందోళనతో చైనావర్తకులు, పరిశ్రమదారులుకూడా ఏకీభవించ నారంభించారు.

ఈ విధంగా ఆందోళన సాగిస్తున్న ప్రజలకళ్ళు తుడవడానికి ఛంగ్-కై-షేక్ ఒక పన్నాగం పన్నారు. ఈ ఆర్థికసంక్షోభానికంతటికీ ప్రధానిమంత్రిగా ఉన్న డాక్టరు సూంగ్ చేతకానితనమే కారణమన్నట్లు తేల్చి అతనిచేత గతరాత్రి రాజీనామా ఇప్పించారు. తాత్కాలికంగా ప్రధాన మంత్రి పదవిని తానే స్వీకరించారు.

త్వరలోనే మంత్రివర్గ పునర్నిర్మాణం జరిగి తమ కొత్తరాజ్యాంగ ప్రణాళిక అమలులోకి వస్తుందనీ, దానితో ప్రస్తుత క్లిష్టపరిస్థితులు తొలగిపోతాయనీ కొమింటాంగు అధికారవర్గాలు ప్రచారం సాగిస్తున్నాయి.

ఈ మాటలు చైనాలో ఎవరికీ సంతృప్తి కలిగించడంలేదు. ఆర్థికసంక్షోభం ఇంకా అధ్వాన్నమవుతాయనే అందరూ అనుకుంటున్నారు.

"ఈ క్లిష్టపరిస్థితికి కారణం అంతర్యుద్ధ విధానమే" అని డాక్టరు సూంగ్ రాజీనామా ఇస్తూ ప్రకటించారు.

పోలీసు దాడులు

సిటీ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు మరి యితర కమ్యూనిస్టుపార్టీ నాయకుల యిండ్ల సోదాలు

బెజవాడ, మార్చి 2

బెజవాడ సిటీ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు కార్యదర్శి 1-3-47వ తేదీ రాత్రి 12 గంటలకు జరిగిన పోలీసుల దాడులపై ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"శనివారం సుమారు 12 గంటల రాత్రివేళ సిటీ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు, [illegible] కమ్మిన పోలీసుజవానులు [illegible] సిటీకమిటీ సభ్యులు [illegible] రావు గారి యిళ్ళచుట్టూ [illegible] మందితో చుట్టుముట్టారు. తరువాత ఆఫీసులోనికి వచ్చి సోదాచెయ్యాలన్నారు. సోదా చేయుటకు అథారిటీ చూపించమనగా [illegible] రికార్డుకోసం రాలేదని, నాయకులకోసం వచ్చామని చెప్పి, ఆఫీసు, ఇళ్ళు, చివరకు పాయిఖానాదొడ్లు సహితం వెతికారు. ఒక గంట తరువాత ఎవరూ కనబడనందున వెనక్కి వెళ్లారు.

ఈ ప్రజారక్షణ ఆర్డినెన్సు వచ్చిన తరువాత దానిని అవకాశంగా తీసుకొని పోలీసులు ఎప్పుడు పడితే అప్పుడు దాడిచేయటం పరిపాటవుతా వుంది. గనుక కమ్యూనిస్టులపై సాగే యీ నిర్బంధవిధానాన్ని సోదర దేశభక్తులంతా నిరసించాలని విజ్ఞప్తిచేస్తున్నాము."

సింగపూర్‌లో

కార్మికుల తిరుగుబాటు

తెల్లయజమానుల పలాయనం

సింగపూర్, మార్చి 1

మలయాలో కేదారబ్బర్ తోటలలో పనిచేస్తున్న ఇండియన్ కార్మికులు తిరుగుబాటు చేశారు. తిరుగుబాటుకు కారణమేమిటో తెలియరావడంలేదు. పోలీసులకు వారికి మధ్య అనేక ప్రదేశాలలో ఘర్షణలు జరిగాయి. రబ్బరు తోటల యజమానులు, వారికుటుంబాలు తోటలనువిడిచి సురక్షిత ప్రదేశాలకు పారిపోతున్నారు. లాంగ్ హాస్టన్ రబ్బరుతోట యజమానిని అతికష్టంమీద పోలీసులు కార్మికుల చేతినుండి తప్పించ గలిగారట. కల్లోలాలు ఉత్తర మలయా అంతటా పాకుతున్నాయి. అదనపు పోలీసుదళాలను పంపుతున్నారు.

*

రంగూన్, మార్చి 1

మాండలే జైలులోని 11 వందలమంది ఖైదీలు తమ విడుదలకై గత ఆదివారం నుండి నిరశనవ్రతం చేస్తున్నారు. బందిపోట్లకు, జైలులోని వారికిపోయనవారి శిక్షలు రద్దు చేస్తూండగా తమరింకా జైలులో ఎందుకు వుండాలని వారి వాదన.

1947-48 బడ్జెట్ అంచనా

(లక్షల రూపాయలలో)

	రివైజ్డు అంచనా 1946—47	బడ్జెట్ అంచనా 1947—48	(—) తక్కువ (+) ఎక్కువలు
రెవిన్యూ—			
మామూలు	51,71.52	48,24.38	—3,47.14
రెవెన్యూ రిజర్వుఫండునుంచి	8,26.00	1,49.00	—6,77.00
మొత్తం ఆదాయం	59,97.52	49,73.38	10,24.14
ఖర్చులు—			
రెవిన్యూ (1) యుద్ధానంతర ప్రణాళికల ఖర్చులుకాక, ప్రభుత్వవాణిజ్యసంస్థలుకాక	47,04.55	36,44.99	—10,59.56
(2) యుద్ధానంతర ప్రణాళికలకు	3,91.22	7,20.75	+3,29.53
(3) ప్రభుత్వవాణిజ్యసంస్థలకు	9,01.36	6,07.07	—2,94.29
మిగులు	.39	.57	+ .18

ప్రజాశక్తి

1947 మార్చి 3 : సోమవారం

ప్రజాస్వామికానికి తిలోదకాలు'

ప్రకాశం పంతులుగారు గాంధీజీని, కాంగ్రెసు హైకమాండునుకూడ ధిక్కరించి మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచరుపార్టీ నాయకుడుగా ఎన్నుకోబడ్డారు. ప్రధాన మంత్రి అయ్యారు. దీనికి కాంగ్రెసువాదుల అండ, ప్రజల బలమే ముఖ్యకారణం

కాని ప్రకాశంగారి మంత్రివర్గం ప్రభుత్వంలోకి వచ్చాక తన కర్తవ్యాన్ని నెరవేర్చలేదు. అందుచేతనే కాంగ్రెసు మితవాద పత్రిక అయిన ఆంధ్రపత్రికకూడ యిలా ఆక్షేపించింది: "మంత్రివర్గం చర్యలయెడ ప్రజలలో అసంతృప్తి ప్రబలివదనుటకు సందేహములేదు. పరిపాలన ప్రజాప్రియముగ, సమర్థనీయముగ నున్నదనుటకు వీలులేదు. దొంగమార్కెట్, లంచగొండితనం, విర్యాలనము కాలేదు సరిగదా వృద్ధియగుచున్నది" (28 తేదీ ఆంధ్రపత్రిక సంపాదకీయం)

ఈ దుర్భర పరిస్థితులలో జీవనోపాధి లేనటువంటి కార్మికులు ఎక్కువ జీతాలకోసం సమ్మెలు చేశారు. రైతులు, కౌలుదార్లు తమ భూములను, పంటలను రక్షించ పూనుకున్నారు. వారిపైన పోలీసులు అరెస్టులు, లాఠీచార్జీలు, తుపాకికాల్పులు చేశారు. అనేకమంది కార్మికుల, రైతుల ప్రాణాలు బలి అయ్యాయి

ప్రకాశం మంత్రివర్గం దొంగవ్యాపారులపైన, జమీందారులపైన చర్య తీసుకోవాలసింది. పోలీసు దుండగాలను అరికట్టి ప్రజల రక్షణ యివ్వాలిసింది. అలా చేయలేదు. పైగా పోలీసు తప్పుడు రిపోర్టులపై ఆధారపడి, గవర్నరుతోకలిసి అతిక్రూరమైన ఆర్డినెన్సును చేసింది. ప్రజానాయకులను వారంటులేకుండా అరెస్టులుచేసి విచారణలేకుండా జైళ్ళకు పంపింది. ఈ చర్యలద్వారా ప్రజలకు దూరమయింది.

కాంగ్రెసు పార్టీలోని ప్రకాశం వ్యతిరేక గ్రూపులన్నీ యీఅవకాశాన్ని గమనిస్తున్నాయి. ప్రజా వ్యతిరేకమైన పాలసీని అరికట్టడానికి వాళ్ళు ప్రయత్నించలేదు. పోలీసు దుండగాలను విరసించలేదు. తిండి-బట్ట లేక అల్లాడుతున్న ప్రశ్నల సజీవ వింబడలేదు. కాని ప్రజలకు దూరమై బలహీనులైన ప్రకాశం నాయకత్వం కొంగించడానికి పూనుకున్నారు. విశ్వాసరాహిత్య తీర్మానం పంపి పార్టీ సమావేశం జరుపమని డిమాండుచేశారు.

ప్రజాస్వామిక సూత్రాలను పాటించితే ప్రకాశం పంతులుగారు వెంటనే సమావేశం జరిపి తనకు మెజారిటీ లేకపోతే రాజీనామా యివ్వాలిసింది. 16 తేదీ నోటీసు అందజేస్తే తలపెట్టాయింది చివరకు 28 తేదీకి సమావేశం వేసారు.

ఈలోగా ఆంధ్రదేశమంతా తిరిగి గాలి దుమారం లేపి జాతీయ దురభిమానం, తమిళ ద్వేషం రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు.

తిండికి, బట్టకుదాలక, జీతాలు పెంచమని సమ్మెచేస్తే, లాఠీచార్జీలు, తుపాకి కాల్పులు చేసిన పోలీసులను సమర్థించిన ఈ ప్రకాశం గారేగా అని కార్మికులు ప్రశ్నించారు. అమ్మబోతే అడివి, కొనబోతే కొరివిగా వుందని బాధపడుతున్న రైతులు అనవసరతలు, ఏరువులు, బట్టలు దొంగవ్యాపారాన్ని గురించి ప్రశ్నించారు. ప్రధాని ఎవరైనా అవేది ప్రజలకు ఒక సమస్యకాదు. తిండి - బట్ట యిచ్చే మంత్రివర్గం. పోలీసు దుండగాలను [illegible]

ప్రకాశంగారు యింతటితో ఆగలేదు. తన అధ్యక్షతనే ఆంధ్ర, తమిళ, కేరళ, కన్నడ కాంగ్రెస్ అధ్యక్షులు సభ్యులుగా వున్న సబ్‌కమిటీనివిభజించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రభావమున్నాయనుకోవడానికిసిద్ధపడిన పరిధులకుపేసిందుంటారని, దీనికితమిళ, కన్నడ, కేరళ కాంగ్రెసు అధ్యక్షులు అంగీకరించలేదు. కాని ప్రకాశంగారు తన మొండిపట్టు వదలలేదు. రంగాగారు, తామూ 27 తేదీన ప్రభుత్వ సెక్రెటేరియట్‌లో కూర్చుని ఇద్దరు పాలలను విదారించారని 28 తేదీ పత్రికల్లో ప్రకటించాయి.

అంతేగాదు. ప్రజాస్వామికానికి పెంత

దూరమయ్యారో తెలిసికోడానికి ఒక విషయం గమనించండి. 1946 అగష్టు 24న యస్.ఐ. రైల్వే సమ్మెనుగురించి, గవర్నరు వ్రాసిన లేఖకూడ యీ విచారణలో సాక్ష్యమట! కాంగ్రెసు అసెంబ్లీ సభ్యులు సమ్మెలను రెచ్చగొట్టి మంత్రివర్గానికి ఇబ్బంది కలిగించారనడానికి స్పారీ అండ్ కంపెనీ, డైరెక్టరు దేవిన్ కూడ ప్రకాశంగారి తరపున సాక్ష్యమిస్తున్నారని (28 తేదీ మెయిల్ రిపోర్టు) రాజీనామా యిచ్చిన తమిళ మంత్రులు ప్రకటించారు.

కమ్యూనిస్టులపై దౌర్జన్య ఆరోపణలకు ప్రకాశంగారు పోలీసు రిపోర్టులమండి పాఠాలు చదివారు. ఆఖరుకు తన పార్టీలోని కాసనసభ్యులపై ఆరోపణలకుకూడా బ్రిటిషు పెట్టుబడిదారు దేవిన్, ఇంగ్లీషు గవర్నరుగార్ల సాక్ష్యాలు తీసికుంటున్నారు. ఎంత విషాదకరం? ప్రజలను వీడిన నాయకులు ఎంతగతికి లోనవుతారు?

ఇంక 28 వ తేదీన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశమయింది. కాంగ్రెసు కార్యదర్శి శంకర్రావుదేవ్ కూడ హాజరయ్యారు. ఇలాంటి సందర్భాలలో మర్యాద ఒకటివుంది. విశ్వాసరాహిత్య తీర్మానం తనమీదనే కాబట్టి ప్రకాశంగారు ఇతరులను అధ్యక్షత వహించమని కోరడం సముచితం. కాని ప్రకాశంగారు అలా చేయలేదు.

తామే అధ్యక్షపీఠం అలంకరించారు. పార్టీ నిబంధనావళిలో సంవత్సరానికి ఒకసారి నాయకుణ్ణి ఎన్నుకోవాలని వుంది. ఇంకా ఏడాది కాలేదు. కాబట్టి విశ్వాసరాహిత్య తీర్మానం నిబంధనలకు విరుద్ధంగా వుందని రూలౌటు చేసివేసారు. ప్రకాశం పంతులుగారు అంతటితో సమావేశాన్నికూడ రద్దుచేసివేశారు.

సభ్యులంతా అక్కడనే ఓమండూరి అధ్యక్షతక్రింద సభ జరిపి విశ్వాసరాహిత్య తీర్మానం ప్యాసుచేసారు. ఓమండూరు రామస్వామిరెడ్డియార్‌గారిని నాయకుడుగా ఎన్నుకున్నారు. 131మంది (134 మంది అని పేపర్లు ప్రకటించిన వార్త సరిగాదు) కాంగ్రెసు శాసనసభ్యులు ఏకగ్రీవంగాపై విధంగా తీర్మానించారు.

ప్రకాశం పంతులుగారు పార్టీసభకు వచ్చే ముందు గవర్నరుగారితో సంప్రదించివచ్చినట్లు వార్తలు తెలుపుతున్నాయి. రాజీనామా యివ్వక భీష్మించికూర్చునివుంటే పైసభ్యులు అసెంబ్లీలోనే విశ్వాసరాహిత్య తీర్మానం తేవచ్చు.

కాని, ప్రకాశంగారు గవర్నరుగారి దయతో అసెంబ్లీ సమావేశమే లేకుండా 93వ సెక్షను అమలు జరిపించుతారనే వదంతులు కూడ వున్నాయి అదే నిజమయితే ప్రకాశం పంతులుగారు ప్రజాస్వామిక సూత్రాలకు పూర్తిగా తిలోదకాలిచ్చారన్న మాట. నగ్నమైన మాటలలో చెప్పాలివస్తే ప్రకాశంగారు తమ ప్రతిష్ఠకు, కాంగ్రెసు ప్రతిష్ఠకు ప్రమాదం కలిగే చర్యలకు పూనుకుంటున్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులపాలసీ అనుసరించుతూ, పోలీసు దుండగాలను సమర్థించి, దొంగ వ్యాపారులను, జమీందారులను స్వేచ్ఛగా వదలి ప్రకాశంగారు ప్రజలకు దూరమయ్యారు. చివరకీస్థితికి దిగజారారు. ప్రతిపక్షులు యింతవరకు పైపాలసీని అరికట్టడానికి ఏమాత్రం కృషిచేయలేదు. అనేక సందర్భాలలో బలపరుస్తూకూడ వచ్చారు. దాని ఫలితమే కాంగ్రెసుప్రతిష్ఠకు భంగమైన యీరకసంగా వచ్చింది.

ఇకనైనా కాంగ్రెసుశాసనసభ్యులు గుణపాఠం నేర్చుకోవాలి. తమ ఎన్నికల ప్రణాళికను వెంటనే అమలు జరుపడానికి కృషి చేయాలి. నిరంకుశ ఆర్డినెన్సును రద్దుచేసి పోలీసు దుండగాలను అరికట్టాలి. ప్రజలకు తిండి - గుడ్డ సౌకర్యాలు అందజేసే మంత్రివర్గాన్ని ఏర్పరచాలి. అపుడే ఓటిచ్చిన ప్రజల విశ్వాసాన్ని పొందుతారు.

గర్భవతిని డిటెయిన్ చేయుటు తగదు

డా॥ అచ్చమాంబగారి ప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 28

ప్రజారక్షణ ఆర్డినెన్సు క్రింద డాక్టర్ రాజన్‌గారి సమమది భార్యయగు వేదులమ్మగార్ని తమిళనాడులో అరెస్టుచేసి వేలూరు జైలుకి పంపారు. ఈమె 8 నెల్ల గర్భవతి. పైగా జైల్లో ఒంటరిగా వుంచబడియుంది. రాత్రిళ్ళు "లాకప్‌లో వుంచుతున్నారు. జైలు పాయీలు. 40 లో కంపేదాలాఅమానుషంగా సదుపాయాలుప్రభుత్వంకారణం చూపకుండా బంధించి స్త్రీలను అందులో గర్భిణీస్త్రీలను. వారి ఆరోగ్యాన్ని కూడా పాటించక ఈ విధంగా బాధపెట్టుట కాంగ్రెసు ప్రభుత్వానికి తగినదికాదు. 1930 లో అనేకమంది స్త్రీలు కాంగ్రెసు ఉద్యమములో జైలుకి పోయినారు అపుడు స్త్రీలు ఒకరిద్దరు గర్భవతులు జైదులో వుంచబడ్డారు. అనాడు ఈ స్త్రీలకు సదుపాయాలులేకి బాధపడుతూ యుంటే. నీచ బ్రిటిష్ ప్రభుత్వాన్ని అఖండంగా విమర్శించి ఆందోళచేశాం ఒకస్త్రీ లాకప్‌లో రాత్రినొప్పులవడి అరుస్తూయుంటేదిక్కులేక పోయింది, తోటిరాజకీయ ఖైదీలు జైలంతా కదిలేలాగా గగ్గోలుచేస్తేగాని, ఆమెను కాళం దీని హాస్పటలుకు పోలేదు. మనము, ఇది ప్రజా ప్రభుత్వమని చెబుతూ ప్రజలను ముఖ్యంగా స్త్రీలను ఈ విధంగా హింసించ డానికి అవమానపడాలి. స్త్రీలంతా ఆందోళన చేసి ఆమెను విడుదలచేయించి ఆరోగ్యాన్ని కాపాడాలి. జైళ్ళలో ఆమెకు సదుపాయాలు ఎక్కువచేయించుట మనకర్తవ్యం వెంటనే మహిళాసంఘాలు, ఆందోళన చేయాలి. ఈ విషయంలో, శాసనసభ్యురాండ్రు శమపనిగా, ఎంచి కదలాలి.

రైతుసంఘ కార్యకర్తలు నిర్దోషులు

ఎడిషనల్ సెషన్సుజడ్జి తీర్పు

ఏలూరు, ఫిబ్రవరి 28

చింతలపూడితాలూకా పోతుమూరు మొఖాసాకు పంబంధించిన శాంత్ర వెంకయ్య పొలంలో 23—12—45 రాత్రి 9 గంటలకు తాలూకా రైతుసంఘ కార్యదర్శి మేదా సిచ్చయ్య యింకా 9 రైతులుకలిసి దోపిడిగా వచ్చి, చంపుతామని భయపెట్టి, దౌర్జన్యంగా 5½ బస్తాల ధాన్యం దోచుకుని పోయారని మొఖాసాదారు మనిషి ఆడపా నరసయ్య పిర్యాదుచేయగా పైవారిమీద తెచ్చిన బంది పోటు కేసు (147—395 సె)లో ముద్దాయిలు నిర్దోషులని జ్యూరీ యిచ్చిన ఏకీభవించి కేసును కొట్టివేశారు.

శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం అడ్వకేటుగారు రైతులపక్షం డిఫెన్సు బహు సమర్థతో నిర్వహించారు.

మొఖాసాదారు, ఆతని మనుషులు,ఏలూరు సర్కిల్ ఇన్స్పెక్టరు. పోలీసు మద్దతుతో రైతుసంఘంమీద దాడి సాగించటం, దొంగ కేసులు బనాయించటం జగద్విదితమే ఈకేసు పూర్తికావటానికి ఒక సంవత్సరం పట్టింది. సుమారు 40 వాయిదాలవరకు పడ్డవి. ఒక్కొక్క రైతు 1500 మైళ్ళు కాలినడకన ప్రయాణంచేసి వ్యయప్రయాసలకు ప్రజా ప్రభుత్వ హయాంలో - లోను గావల్సి వచ్చింది.

ప్రభుత్వానికి కంపౌడర్ల విజ్ఞప్తి

నర్సులు, మంత్రసానులతోబాటు సమాన జీతాలివ్వాలి

బందరు, ఫిబ్రవరి 26

మద్రాసు ప్రధానికి ఆరోగ్యశాఖామంత్రికి, మద్రాసుప్రభుత్వ సర్జన్ జనరల్‌కూ, కృష్ణా జిల్లా మెడికల్ ఆఫీసరుకూ, స్థానిక సెంపు దలపై జనవరి 28న ప్రభుత్వం చేసిన ప్రకటనపై అసమ్మతితెలియపరుస్తూ కంపౌండర్ల తరపున ఒక విజ్ఞప్తి పంపబడింది.

నర్సులు, మంత్రసానులకంటె ఎక్కువ విద్యార్హత కలిగివున్నప్పటికీ, తమకు వారి కంటె చాల తక్కువ జీతాలు యివ్వబడుతున్నాయని, వారికిచ్చే డాకల్సి, ఉచితదుస్తులు మొదలైన సౌకర్యాలు తమకివ్వని విజ్ఞప్తిలో తెలియజేశారు. పై రెండు తరగతులవారికి సరిపడే జీతాలు స్కేళ్ళు తదితర సౌకర్యాలు కలిగించాలని కోరారు.

నల్లగొండ ప్రజల దారుణదుర్భరస్థితిగతులు

ఆంధ్ర మహాసభనాయకుల ప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 24

ఆంధ్రమహాసభా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, జి. వి పున్నయ్యశాస్త్రిగార్లు నల్లగొండ పరిస్థితిని గురించి ఈ విధంగా పత్రికా ప్రకటన చేస్తున్నారు.

"మేము నల్లగొండజిల్లాలో 280 మైళ్లు ప్రయాణంచేసి ఉన్న తాలూకాలలో అరు తాలూకాలలో ఏడుకేంద్రాలను చూశాం.

ఇప్పటికే చాలామంది ప్రముఖులు యీ జిల్లాను దర్శించి వారి అభిప్రాయాలను ప్రకటించారు. ఇప్పుడు ఒక ప్రముఖ స్టేటు కాంగ్రెసు నాయకునితోసహా ప్రభుత్వం ఒక అధికారకమిటీని పరిస్థితులను విచారణ చేయడానికి ఏర్పరచింది. గాబట్టి మేమేమీ ఎక్కువగా చెప్పడం అనవసరం అని తలుస్తున్నాం. డాక్టరు కర్మా, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీ, దామానందతీర్థగార్లు ప్రకటనలుచాలవరకు నిజముగాకనబడుచున్నాయి.

ఇక కమ్యూనిస్టులనుగురించి చెప్పాలంటే వారు అక్రమాన్ని, అన్యాయాన్ని, దాడులను అవసరమైతే దౌర్జన్యంతోకూడా ప్రతిఘటించడానికి గ్రామాల ప్రజలను ఆయత్తపరచడమేతమఉద్దేశ్యమని వారిపత్రికలోను, వారు ప్రచురించిన ఇతర సాహిత్యంలోను ప్రకటించారు. ఆ విషయాన్ని వారెప్పుడూ రహస్యంగా వుంచలేదు.

మా ఉద్దేశ్యంలో సంస్థానంలో ఈకల్లోలానికి మూడు ముఖ్య కారణాలున్నాయి.

(1) ప్రజలు అనుభవించే అతి దారుణ దుర్భరస్థితి.

(2) ప్రజలకూ అధికారులకు మధ్యవున్న అగాథం. కనీసం అధికారులకు చదువు సంధ్యలు లేని మామూలు ప్రజల భాషన్నా తెలియదు.

(3) ప్రజలకూ ప్రభుత్వానికి మధ్యవున్న వర్గాలు. ఈ వర్గాలకు చాలవరకు ప్రభుత్వోద్యోగులు లోబడి ఉంటారు తింటారు. ఈ పై వర్గాలకు చక్కటి ఉర్దూ భాషలో విద్యా బోధన ఉంటుంది. ప్రజలేమో అష్టకష్టాలు అనుభవించే అమాయక ప్రజ.

ఇల్లాంటి పరిస్థితులలో సంస్థానాధికారులు తమ యిష్టమువచ్చినట్లు పరిపాలన చేయనివ్వడం చాల ప్రమాదకరం.

జాతీయకాంగ్రెసు చేసేదల్లా రాజులకు నవాబులకు, ప్రస్తుత పరిస్థితులను గమనించి ప్రజాపరిపాలన ఏర్పరచమని సలహా చేయడం మాత్రమే. అంతకన్నా మరేమీ సాయపడలేదు.

ఇలాంటి పరిస్థితులలో ప్రజలే నాయకత్వం వహించి స్థానికపోరాటాలద్వారా వీలైనంత అధికారాన్నిపొంది కొంతవరకైనా తమ కష్టాలను పోగొట్టుకోవాలి. ఈ పోరాటాలతోపాటే ఆర్థికంగా, సాంఘికంగా రాజకీయంగా పూర్తిస్వాతంత్ర్యాన్నిపొందడానికి అహింసాయుతంగా కాంగ్రెసు మాదిరిగానే ప్రజాఉద్యమాన్ని నిర్మించుకోవాలసిన అవసరముంది.

స్టేటుకాంగ్రెసు, శాసనసభకు నిజమైన అధికారంలేదని ఈమధ్య జరిగిన శాసనసభ ఎన్నికలలో పాల్గొన నిరాకరించింది. అయితే వారిప్పుడు ప్రభుత్వం ఏర్పరిచే మంత్రివర్గములో కొన్ని సీట్లన్నా ఇవ్వమని కోరాలి. అప్పుడే ప్రజలుపడే బాధలను కొంతవరకైనా నివారించడానికి కృషిచేయవచ్చు. ప్రభుత్వం యిల్లాంటి రాజీపద్ధతికి రానప్పుడు ప్రభుత్వ దౌర్జన్యపద్ధతికి ప్రతిగా ప్రజలు దౌర్జన్యంగా ఎదుర్కొనడం జరుగుతుంది. అది ఏమాత్రం వాంఛనీయంకాదు. దీనివలన ప్రజలలో నిస్పృహా నిరాశ కలుగుతాయి. ఆ స్థితిని రాకుండా ప్రజానాయకులూ, ప్రభుత్వప్రతినిధులూ కృషిచేస్తారని ఆశిస్తున్నాం.

ప్రభుత్వంఇప్పటివరకు రాజకీయ ఖైదీలను విడుదలచేయసందుకు మావంతసాన్ని వెలిబుచ్చుతూ, పూర్తిగా జైళ్ళలో ఒక్కరుకూడా లేకుండా అందరినీ విడుదేయవలసిందిగా కోరుతున్నాము.

గుంటూరు ఉపాధ్యాయులకోర్కెలు కమిటీ తీర్చాలి

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి ప్రకటన

గుంటూరు, మార్చి [illegible]

ఉపాధ్యాయులలో అసంతృప్తి నానాటికీ తీవ్రమై గుంటూరు హిందూకాలేజి హైస్కూలు ఉపాధ్యాయులు సమ్మెను ప్రారంభించారు. న్యాయమైన జీవనభృతికోసం కమిటీకి రాయబారాలు పలిపి విరాళవెంది చేయవలసిన [illegible] సమ్మె చేస్తున్నారు. అందువల్ల పరీక్షలు సమీపించుతున్న యీ రోజుల్లో 3000 మంది విద్యార్థుల చదువుకు తీరనినష్టం కలుగుచున్నది. కమిటీవారు డబ్బులేదని కుంటిసాకులు చెపుతూ ఉపాధ్యాయుల కడుపు మాడుస్తున్నారు.

హైస్కూలుకు ఒక లక్ష పన్నెండువేల సంవత్సరాదాయం. ఇప్పుడు కమిటీ ఉపాధ్యాయులకొరకు ఖర్చుచేసేది రు. 63000 లు మాత్రమే. ఉపాధ్యాయులకోర్కెలు ప్రకారము జీతమిచ్చిన కమిటీకి అదనంగా రు. 25000 లు మాత్రం ఖర్చుఅవుతుంది. అందులో సగం గవర్నమెంటు గ్రాంటు రూపంగా యిస్తుంది. అప్పుడు కమిటీకి రు. 75000 లు మాత్రం ఖర్చుఅవుతుంది. అలాంటప్పుడు ఉపాధ్యాయుల జీతములు హెచ్చించుటకు కమిటీ ముందుకు రాకపోవటం విచారకరం.

భావిపౌరులను తయారుచేయవల్సిన ఉపాధ్యాయులు వస్తున్నతో వేవిధంగా [illegible] కార్యక్రమమును కొనసాగించగలరు. కమిటీ ఉపాధ్యాయులమొరను పెడచెవిని పెట్టింది. కనుక ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకొని ఉపాధ్యాయుల కోర్కెలను కమిటీ నెరవేర్చేలా చూడాలి. 3000 మంది విద్యార్థుల జీవితాలు నాశనంకాకుండా కాపాడాలి. విద్యార్థులంతా ఉపాధ్యాయులకు అండగా నిలబడి వారి న్యాయమైన కోర్కెలు నెరవేరేలా ఆందోళన చేయాలని విజ్ఞప్తి చేయుచున్నాం.

ప్రాతినిధ్యంగల కార్మిక సంస్థలనే గుర్తించాలి

యస్. ఐ. కార్మికుల విజ్ఞప్తి

మండపం, ఫిబ్రవరి 24

యస్. ఐ. ఆర్. లేబరు యూనియన్ మండపం బ్రాంచి యూనియన్ సభ్యులు శ్రీ జోసఫ్ తంగవేల్ అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది తీర్మానాలు చేశారు.

రైల్వే కార్మికులకు పూర్తి ప్రాతినిధ్యంగల దక్షిణ ఇండియా రైల్వే లేబరు యూనియన్‌ను, అఖిలభారత రైల్వేమెన్ ఫెడరేషనులోనుండి వెళ్ళగొట్టడాన్ని తీవ్రంగా ఖండించుతూ, పోటరు రైల్వే లేబరు యూనియన్‌ను పై చర్యను ఖండించవలసిందిగా కోరారు.

ఏ కార్మిక సంస్థ కార్మికులకు నిజమైన ప్రాతినిధ్యం వహిస్తున్నదీ ఓటింగువల్ల తెలుసుకొని దానితోనే వ్యవహారములు జరుపవలసిందిగా రైల్వేబోర్డును కోరుతూ మరొక తీర్మానం చేశారు.

పై విధమైన పద్ధతి వలననే 'బోగస్' యూనియన్‌లకు స్థానం లేకుండా నిజమైన యూనియన్‌లు అభివృద్ధిపొందటానికై అవకాశం కలుగుతుందనే అభిప్రాయాన్ని తెలియపరచారు.

దొంగవ్యాపార్లను ఉరితీయ్యాలనే నెహ్రూ

స్వేచ్ఛగా కొల్లగొట్టమంటోంది, మంత్రివర్గనిస్తబ్ధత!

700 డబ్బాలు కొబ్బరినూనె దాచడానికి ప్రయత్నం

తెనాలి, ఫిబ్రవరి 26

తెనాలిపట్టణంలో జొన్నలగడ్డ శ్రీరాములుగారికి 700 కొబ్బరినూనె డబ్బాలు రైలులో వచ్చాయి. చిన్న 170 డబ్బాలను పట్టణ ఆహారకమిటీవారు పట్టుకొన్నారు. కాని వర్తకుడు యీరోజు వుదయం సీళ్ళు పూడదీసి,నూనెతీసి శనగనూనెపోస్తున్నారు. ఈదితెలిసి పట్టణ కొటావర్కర్సుయూనియన్ కార్యదర్శి కొల్లిపర భాస్కరరావుగారు ఆహారకమిటీ అధ్యక్షులు కావి సత్యనారాయణగారికి తెలియజేశారు. వెంటనే అధ్యక్షులు గోడౌనుకు వెళ్ళారు. వర్తకుడు కేసు లేకుండ తప్పించుకోవాలని యత్నిస్తున్నాడు. ప్రజలకేమో కంట్రోలు రేటుకు నూనెదొరకక బాధపడుతుంటే, అధిక ధరలకు అమ్మి లాభాలను గడిరదాలని మిగిలిన 530 డబ్బాలు దాచివేశాడువర్తకుడు. ఈయన లోగడ కనగలు దొంగమార్కెటులో అమ్మితే కేసు పెట్టబడిందని గద్దె రామయ్యగారు వ్రాస్తున్నారు.

భీమవరంలో అగ్గిపెట్టెల కరువు

భీమవరం, ఫిబ్రవరి 20

భీమవరంలో అగ్గిపెట్టెల కొరత ఏ కోటా వచ్చిన సమ్మన్నా ప్రజలకు అందుటలేదు. వర్తకులు కోటావచ్చినప్పుడు కొద్దిగా అమ్మి లేవు పొమ్మంటున్నారు. వాళ్ళు అడిందె ఆటా పాడింది పాట క్రింద ఉందని బి. సత్యనారాయణగారు వ్రాస్తున్నారు.

వడాలి

వడాలి, ఫిబ్రవరి 25

కైకలూరు తాలూకా వడాలి కేంద్రములో ప్రజలకు నిత్యావసరములయిన కొబ్బరినూనె, పంచదార, బెల్లం అగ్గిపెట్టెలు దొరుకక ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు.

దొంగ వ్యాపారస్తులు బ్లాకుమార్కెట్లో కొబ్బరినూనె దొంగచాటుగా రు 6—0—0 లగాయతు రు 8-0-0 వరకు అమ్ముతున్నారు అదికూడా కల్తీనూనె అగ్గిపెట్టెలు, మంచి బెల్లం కూడా ప్రజలకు వర్తకులు అమ్ముటలేదు. సరుకును స్వాధీనము చేసుకుని ప్రజలకు అందజేయుటకు ప్రభుత్వము పూనుకోవలసిందిగా కోరుచున్నావని యం. సుబ్బారెడ్డిగారు వ్రాస్తున్నారు.

50,000 అగ్గిపెట్టెలు దొంగవ్యాపారం

ఏలూరు, ఫిబ్రవరి 27

ఏలూరు పట్టణమును అగ్గిపెట్టెల లోటు వర్తకులు పిల్లలకొట్టుల ప్రజలకు అందకుండా బ్లాక్‌మార్కెట్లు అక్రమ ద్వారా లభాలుచేసి ప్రజలను పీడించుకు తింటున్నారు.

26 వ తేదిని 60,000 అగ్గిపెట్టెలు, 403 వెంబరుగల పెద్దాచిట్టెయ్య లారీలో దొంగతనంగా బెజవాడకు ఎగుమతి జరుగుచుండగా అధ్యాసి తెలిసి కమ్యూనిస్టు వాలంటీర్లు వాటిని పట్టి పోలీసు అధికారులకు స్వాధీనం చేశారని ఎ. పర్వేశ్వరరావుగారు వ్రాస్తున్నారు.

100 బస్తాల దొంగధాన్యం పట్టుబడింది

మునిపల్లి, ఫిబ్రవరి 27

సకుసులేటిసుబ్బయ్యగారిలా వ్రాస్తున్నారు: బాపట్ల తాలూకా మునిపల్లి గ్రామములో మాదులగుంట అప్పారావు 26-2-47 తేదీ రాత్రి 12 గంటలకు తన తాలూకు 100 బస్తాల వరిధాన్యంను అర్తోట అయ్యన్న, గుంటుపల్లి రామయ్య బగ్గెలాల 10 బండ్లలో దొంకదారిని ధాన్యమును దొంగ మార్కెటుకు పంపుచుండగా మునిపల్లిగ్రామ కరణం, పెట్టింతో వెళ్ళిపట్టుకొని బ్రాహ్మణ కోడూరు గ్రామ మునసబుగారి వశాన వప్పగించి గవర్నమెంటుకు రిపోర్టు చేసినట్లు తెలుస్తూయున్నది ఈ అప్పారావుగారు మునిపల్లి క్రయ, విక్రయ సంఘమునకు ప్రసిడెంటును, గ్రామ పుడ్‌కమిటీ ప్రసిడెంటును, బెంచి మేజిస్ట్రేటు అయి వున్నారు.

పై అధికార్లు ఈ విషయంవిచారించి తగు చర్య తీసుకోవలయునని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

దొంగ వ్యాపారులు

తిరువూరు (కృష్ణా) నైజాం సరిహద్దున వుంది. కొబ్బరినూనె, బెల్లం వగయిరాలు దొంగమార్కెట్‌లో నివరీతమైన ధరలకు ఎగుమతి చేస్తూంటారు. కొబ్బరినూనెకు కంట్రోలు వస్తుందనగానే సరుకంతా దొంగమార్కెట్‌కు పోయింది. ప్రజలు కొబ్బరినూనె దొరకక చాల యిబ్బంది పడుచున్నారు. దొంగమార్కెట్‌లో వీశె 1 కి రు 6-4-0 లకు అమ్ముతున్నారు.

14-2-47 న తిరువూరు కాపురస్తుడు నాళ్ళా సిచ్చయ్య 3 వీశెలు రు 1-9-0 లకు అమ్ముచుండగా పోలీసు (తిరువూరు)వారు పట్టుకున్నారు. ఈ సందర్భంలో నాళ్ళా సిచ్చయ్య, బంధావు వీరభద్రంగార్లను అరెస్టు చేశారు. తర్వాత జామీనుపై విడుదల చేశారు. వర్తకులు కేసునుండి తప్పించుకొనుటకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు గ్రామంలో పుకారుగావుంది. కాన అధికారులు వెంటనే కేసుపెట్టి దొంగవర్తకులపై తగు చర్య తీసుకోవాలని గరికిపాటి కృష్ణారావుగారు వ్రాస్తున్నారు.

వేంపల్లె స్టోర్సులో దొంగవ్యాపారం

వేంపల్లె, ఫిబ్రవరి 23

కడపజిల్లా వేంపల్లె గ్రామము స్టోర్సులో నుంచి 144 శేర్లు శనగలు, సప్పులుదట్టి వాండ్లకు స్టోర్సు సెక్రటరీ నోబుల్‌రెడ్డిగారు యిచ్చినట్లు, సిర్కా సప్లయి ఆఫీసరుగారు యీ దొంగవ్యాపారిని పట్టుకొని కేసు పెట్టినారని కె. రామరెడ్డిగారు వ్రాస్తున్నారు.

పట్టుబడిన దొంగవ్యాపారులను వదలరాదు

కొండూరు, ఫిబ్రవరి 20

కడపజిల్లా కొండూరు స్టోర్సునుండి ఫిబ్రవరి 18 వ తేదీ రాత్రి 6 శనగలుమూటలు, ఒక కిరిసిను టిన్ను బండిపైవేసి తీసుకు పోతున్నారు. ఆ విషయం ఎ. వీరారెడ్డిగారికి తెలిసి ఆబండిని పట్టుకుని సబ్‌యిన్‌స్పెక్టరుకు నప్పచెప్పిరి. కాని యిప్పటివరకు ఆ దొంగ వ్యాపారంవిషయమై యేవిధమగు చర్యతీసుకోబడలేదు. పై అధికార్లు వెంటనే విచారించి యీ దొంగవ్యాపారానికి కారకులగు వారిని శిక్షించాలని కోరుతున్నామని తాలూకాకమిటీ సభ్యులు కె. రామిరెడ్డిగారు వ్రాస్తున్నారు.

దొంగ కొబ్బరినూనె డబ్బాలు పట్టుబడ్డాయి

పత్తేపల్లి, ఫిబ్రవరి 27

పత్తేపల్లిలో వనమా ముక్కయ్య అండ్ సన్సువారిని 2 డబ్బాలు కొబ్బరినూనెడబ్బాలు, సర్పవరపుపేట నుండి రహస్యంగా తెస్తుండగా పత్తేపల్లి సబ్‌ఇన్‌స్పెక్టరు పట్టుకొని పోలీసు స్టేషనులో వుంచారని గద్దె పకీరయ్యగారు వ్రాస్తున్నారు.

దొంగబియ్యం పట్టుబడింది

ఏదిద, ఫిబ్రవరి 26

నిన్నటిరోజున ఉదయం 10 గంటలకు మండపేట పిర్కా ఉత్పత్తి కొనుగోలుదారు సహకారసంఘ వైస్‌ప్రెసిడెంటు అయిన మేకా రామచంద్రుడుగారు స్వయంగావెళ్ళి, శ్రీ గింతలపూడి సుబ్బారావుగారి శ్రీరామ కృష్ణా రైస్‌మిల్లు (నెం. 2)లో అదనంగా వున్న 4 బస్తాలబియ్యముసు పట్టుకొన్నారని సర్వతిన సాహారావుగారు వ్రాస్తున్నారు.

రేషను గుడ్డలు అగుపించుటలేదు

ఇరుగళం, ఫిబ్రవరి 28

ఇరుగళం గ్రామ రేషను బట్టల దుకాణదారు గోపాలశెట్టి తనకొట్టుకు వచ్చే రేషను గుడ్డను దాచి, ప్రజలువెళ్ళి అడిగితే అయిపోయిందని చెపుతున్నాడు. పై అధికార్లువిచారించిప్రజలకుగుడ్డసక్రమంగాఅందజేయుంచాలని గ్రామస్తులు కోరుతున్నారు

కర్నూలులో కట్టెల కరువు

ప్రజల ఆందోళన

కర్నూలు, ఫిబ్రవరి 20

కర్నూలు పట్టణ కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన పట్టణంలో కట్టెల కరువుమీద బహిరంగసభ జరుపబడింది.

కామ్రేడ్ టి.జమ్మన్న అధ్యక్షతవహించారు. పి. హనుమంతరావుగారు ఉపన్యసించారు. సభలో కామ్రేడ్ ఏ. హనుమంతరావు, టి. జమ్మన్న, శ్రీ డాక్టరు ఎ. కృష్ణరావు, యన్. నరసింగరావుగార్లను కలెక్టర్ వద్దకు, రాయబారం నడుపుటకు ఎన్నుకున్నారు.

చెలమ, ఆత్మకూరు, వెలుగోడులలో కొట్టి తయారుగావున్న 4000 లు టన్నుల కట్టెకు వెంటనే రవాణా సౌకర్యాలు కలిగించాలనీ, సప్లయి పెంచాలనీ, పట్టణంలోకి కంట్రాక్టర్లే కట్టెలు తేవాలనే ఉత్తర్వును ఉపసంహరించాలనీ, రేషనింగు అమలు జరిపి చాలినంత వంటకట్టె అందరికీ సప్లయి చేయాలనీ సభలో తీర్మానించారు.

రాయబార కమిటీ పై తీర్మానాలతో ఒక మెమోరాండమును జిల్లా కలెక్టరుకు సమర్పించారు. కలెక్టరు జవాబిస్తూ వాగన్లకోసం ప్రయత్నిస్తున్నాననీ, త్వరలోనే యీ సమస్య పరిష్కారం అవుతుందనీ చెప్పారు, ఇతర చోట్లనుండి ఎవ్వరూ కట్టెలను తీసుకొని రాకూడదు అనే ఉత్తరువును ఉపసంహరించుటకు ఒప్పుకున్నారు. కట్టెల కరువువల్ల పట్టణమంతా అల్లకల్లోలంగా ఉంది. పౌరులు ఈ విషయమై మద్రాసుకు టెలిగ్రాములు గుప్పుతున్నారు.

చాకలి సోడాలేక రజకుల యిబ్బంది

కొత్తపేట, ఫిబ్రవరి 26

తూర్పుగోదావరి జిల్లా రాజోలు, రామచంద్రపురం, అమలాపురం తాలూకాలలో చాకలిసోడా దొరకక బట్టలు బాగు చేయాలంటే రజకులు చాల యిబ్బంది పడుతున్నారు. దొంగవర్తకులు సరుకు దాచివేసి వీశె 1కి రు 0—6—6కు అమ్మవలసిన సోడా రు 2—0—0 ల వరకూ కూడ అమ్ముతున్నారు. కొందరికి 12 మైళ్ళదూరంకూడ నడిచి అమలాపురం వెళ్ళితే నెలకు 3 వీసెల కన్న మించి యివ్వడంలేదు. ప్రభుత్వం వెంటనే ఈ దొంగవ్యాపారాన్ని అరికట్టి కుటుంబానికి కనీసం నెలకు 8 వీసెలన్నా సోడాను స్థానిక ఆహారకమిటీల ద్వారా సప్లయిచేయాలని రజకులు ఆందోళన చేస్తున్నారు.

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక సంగ చందా	9—0—0
వారపత్రిక	0—3—0

రేషన్ డిపోల్లో గింజలు నాస్తి

ప్రభుత్వాధికారుల చేతకాని సరఫరా పద్ధతి

ముంగండ, ఫిబ్రవరి 26

శ్రీ చెరుకూరి సీతారామశాస్త్రిగారిలా వ్రాస్తున్నారు:

రాజోలు తాలూకా ముంగండలోను, చుట్టుపక్కల గ్రామాల్లోను రేషన్‌డిపోలలో బియ్యంగాని, ధాన్యంగాని లేవు, సరుకు సప్లయి కావడంలేదని డిపోదార్లు అంటున్నారు. ఇక్కడి కొత్తకొనుగోలు సంఘం ఏమీ సప్లయిచేయకలేక పోతోంది. పేద ప్రజలు చాల బాధపడుతున్నారు. అప్పు కూడ పుట్టక కొన్ని యిండ్లలో పొగలేవడం లేదు. ప్రభుత్వం వెంటనే పూనుకొని ప్రజలకు బియ్యం అందించి విషమ పరిస్థితులు సరిచేయాలి.

తాడికొండఫిర్కాలో

పొన్నెకల్లు, ఫిబ్రవరి 25

గుంటూరుజిల్లా తాడికొండఫిర్కా పొన్నెకల్లు, రావెల, దేజాప్పురం, పాములపాడు, లచ్చన్నగుడిపూడి వగైరా గ్రామాల్లోని రేషన్ షాపులకు రెండు వారాలనుండి బియ్యం సప్లయిలేదు. విదు ముక్కల సెంటరుల్లో నిల్వలేక గుంటూరుకు పర్మిట్లుయిచ్చారు. అక్కడ కావలసినంత లేదు. ఈ వారం మాత్రం కొద్దిగా వచ్చాయి. ఇందువల్ల చుట్టుప్రక్కల పొగాకు కార్మికులు యితర పేదలు పస్తులుకూడా పండాల్సివస్తోంది. పొగాకు కార్మికులకు అదనపు రేషన్ లేకపోగా, మామూలురేషన్‌కూడ ప్రభుత్వం అందించలేకపోతోంది. వెంటనే బియ్యపు నిల్వలు పెట్టించి ప్రభుత్వం కార్మికుల బాధలు తొలగించాలని గుర్రం కోటయ్యగారు వ్రాస్తున్నారు.

యర్రగుంట్లలో

యర్రగుంట్ల, ఫిబ్రవరి 20

తిరువెళ్ళ తాలూకా యర్రగుంట్ల గ్రామం కోపరేటివ్‌స్టోర్సులో రెండు నెలలనుండి జొన్నలులేవు. వంట రోజుల్లోనే గింజలు దొరకక ప్రజలు ముందు ఎలావుంటుందోనని భయపడుతున్నారు. నూనె, పంచదార, [illegible]

మొదలైన వస్తువులు [illegible] కె. వెంకట్రామశర్మగారు [illegible]

రాయదుర్గంలో కలెక్టరు [illegible] రాయబారం

రాయదుర్గం, [illegible]

ఇప్పటి ఆహారపరిస్థితిని [illegible] దానికి చిన్న సాయత్రం [illegible] ఆహారకమిటీ ప్రెసిడెంటు [illegible] దంతాయుతి ప్రెసిడెంటు [illegible] మరి రెండు సంఘలనుండి [illegible] జిల్లా కలెక్టరువద్దకు రాయ[illegible] వురుగుపట్టిన జొన్నలు, [illegible] వచ్చిన నూకలబియ్యం డిపో[illegible] రనీ, కిరాసిన్, చక్కెర [illegible] లేదనీ, తాసీల్దారు గ్రామ[illegible] కారం చేయడంలేదనీ విజ్ఞప్తి[illegible] వాటితో, చక్కబెట్టుకోవాల[illegible] వలసోయిద్చారు. ప్రజలలో [illegible] హెచ్చుగాఉంది.

ఊటుకూరులో

ఊటుకూరు, [illegible]

గత రెండు వారాలనుండి [illegible] తాలూకా ఊటుకూరు రేషన్‌షాపులో [illegible] లేవు. ఈ విషయం జిల్లాఅధి[illegible] తేగా ఇచ్చుట రెండు రైస్‌మిల్లుల[illegible] ధాన్యం యివ్వవలసినదిగా [illegible] ఈ పూరి మిల్లులలో 160 పుట్ల [illegible] ధాన్యం నిల్వకూడ ఉంది. [illegible] మైనా లేదు రు 0-2-6 ల [illegible] అమ్ముతున్నారు. మిల్లుకు [illegible] నిర్ణయించిన ధాన్యం ధర పుట్టి 1కి [illegible] మాత్రం. ఆ ధాన్యమే తిరిగి [illegible] రు 160-2-8 లు అమ్ముతున్నా[illegible] ఈ వ్యవసాయపు పనిరోజుల[illegible] ములు పగలంతా పనిచేసి సర్వ[illegible] దంచుకొని వండుకోడానికి [illegible]

మాజిల్లాలో కమ్యూనిస్టులు శాంతిక భంగంకారు

అనంతపురంజిల్లా కాంగ్రెసు నాయకుల ప్రకటన

ధర్మవరం, ఫిబ్రవరి, 25

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యులు పల్లెం శ్రీనివాసులుగారు ఇలా వ్రాస్తున్నారు.

మా అనంతపురం జిల్లాలో అరెస్టుకాబడిన కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు టి. నాగిరెడ్డి, యన్. రాజశేఖర్, బి. సదాశివన్ గార్లు ప్రజాశాంతికి భంగం కలిగించు కార్యములు చేయలేదు. ఈవిషయమై ధర్మవరం తాలూకా కాంగ్రెసుకమిటీ యందున్నూ, ధర్మవరం పౌరుల సభలో కూడ తీర్మానాలుచేయబడ్డాయి. కాబట్టి వారిని వెంటనే విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్నికోరుతున్నాను.

అనంతపురం జిల్లా కాంగ్రెస్‌కమిటీసభ్యుడు

ధర్మవరం ఫిబ్రవరి 25

అనంతపురం జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుడు శ్రీ యమ్. కె. కాశీరావు యిలా ప్రకటిస్తున్నారు:

మా జిల్లాలో కమ్యూనిస్టులు ప్రజాశాంతికి భంగకరముగా ఏమీ చేయలేదు. ఎలాటి అక్రమములు చేయలేదు. కాబట్టి మా జిల్లాలో అరెస్టు చేయబడిన కమ్యూనిస్టులను వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

ధర్మవరం తాలూకా కాంగ్రెసు తీర్మానం

ధర్మవరం, ఫిబ్రవరి 25

ధర్మవరంతాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం కనగానపల్లెలో జనవరి [illegible] తేదీ సమావేశమయి యీ క్రింది తీర్మా[illegible] చేశారు.

'ప్రజారక్షణ భంగము కలిగిం[illegible] కమ్యూనిస్టులను మాజిల్లాలోనేగాక [illegible] మంతటా అరెస్టుచేయుట అనవసరం. [illegible] వారిని వెంటనే విడుదల చేయవలసింది[illegible] ప్రభుత్వాన్ని కోరుతున్నాం.'

బందరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు

పెన్మారు, ఫిబ్రవరి [illegible]

బందరు తాలూకా కాంగ్రెసు ప్రెసిడెం[illegible] శ్రీ యెర్రంశెట్టి కృష్ణమూర్తి ఇలా ప్రకట[illegible]తున్నారు:

మద్రాసు ప్రభుత్వంవారు జారీచేయు[illegible] ఆర్డినెన్సు ప్రజాస్వామ్యమునకు భంగకర[illegible] అధికారుల నిరంకుశత్వమున[illegible] గలదు. భావన్న అంతిమ [illegible] భారతీయులమందరమూ [illegible] రాజకీయ భేదాభిప్రాయమున్న[illegible] పోరాటము సలుపవలయున్న[illegible] వెంటనే యీ ఆర్డినెన్సును [illegible] కోవలసినదిగా ప్రభుత్వమును కోరు[illegible]తున్నాను.

ప్రధాన బడ్జెట్ ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి)

[illegible] 7 లక్షల 21 వేల రెవిన్యూ [illegible] వేశాము. ఈ గ్రాంటులు ఎలా [illegible] కేంద్రప్రభుత్వమింకా అంగీ [illegible] [illegible] వచ్చినంతర్వాత అభిప్రాయనిర్ణయంచేస్తారు. [illegible]గా 1947–48 కేంద్రప్రభుత్వం బడ్జెటులో ఈ గ్రాంటులకు, అధికోత్పత్తికి కలిపి మదరాసు రాష్ట్రానికి రూ. 6 కోట్ల 25 లక్షలు ఇస్తామని కేంద్రప్రభుత్వం తెలియపరిచింది.

"వచ్చే అయిదేళ్ళలోను ఈ స్కీములకు మదరాసుప్రభుత్వం ఖర్చుపెట్ట వీలులేదు. కాబట్టి కేంద్రప్రభుత్వం గ్రాంటులతో పడవాలి. అందుకుతోడు ప్రజలనుండో లేక కేంద్రప్రభుత్వంనుండో అప్పు తీసుకోవాలి.

"గ్రామోద్ధరణ మొదలైనవానికి రూ 60 లక్షలు ఈయేడు ఖర్చుఅయింది. రూ. 340 లక్షలింకా ఉన్నవి.

"ఈ యేడు వర్షాలు సరిగా ఉన్నందువల్ల ఆహారపరిస్థితి బాగుపడుతుందని ఆశిస్తున్నాము. కాబట్టి దిగుమతులు కొంత తగ్గవచ్చును. ఇందుమూలంగా ప్రభుత్వ వాణిజ్య ప్రణాళికకు అయ్యేఖర్చులు కొంత తగ్గిపోవచ్చును.

"పైదాపేటలో రూ. 2 లక్షల 81 వేల ఖర్చుతో ఓకపాలయంత్రాగారం ఏర్పరచాం. ఇందులో తయారయ్యేపాలు మదరాసు పట్టణంలో రోజుకు 12 ఔన్సులు చొప్పున సరఫరా చేయబడుతుంది.

విద్యాశాఖకు ఖర్చు

"నిర్బంధ ప్రాథమికవిద్యను ప్రతి జిల్లాలోను మరికొన్ని జిల్లాలలో అమలుజరుపుతాము. ఇందులో 1 లక్ష యాభై వేలమంది బాలబాలికలు ఈ ప్రణాళికక్రిందికి వస్తారు. ఇందుకు 13½ లక్షల రూపాయలు ఖర్చవుతాయి. ఈ స్కీముకు తగిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి రూ. 5 లక్షలు ప్రత్యేకించాము.

"గ్రామ పునరుద్ధరణ అమలులోవున్న చోట్ల కేంద్రశాఖా గ్రంథాలయాలు నిర్మించేందుకు రూ. 1 లక్ష 15 వేలు ఖర్చవుతుందని అంచనావేశాము. ఈవిద్యాశాఖకుగాను స్థానిక సంస్థలకు 34 లక్షలు, ప్రయివేట్ మానేజ్మెంట్ గల స్కూళ్ళకు రూ. 108 లక్షలు గ్రాంటులిస్తున్నాము. ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం కరువుభత్యాలను ఇచ్చేందుకు కొన్ని ప్రత్యేక గ్రాంటులు (15 లక్షల 40 వేలు), ఎయిడెడ్ స్కూలు టీచర్లకుగాను రూ. 5 లక్షల 60 వేలు ప్రత్యేకించాము. పాల్ఘాటు కాలేజీ భవన నిర్మాణానికి 75 లక్షలు, రాజమండ్రి కాలేజీకి 6 లక్షలు ప్రత్యేకించాము.

ఆరోగ్య వైద్యసౌకర్యాలు

"ఇప్పుడున్న మదరాసు ఇండియన్ మెడికల్ స్కూలును, కాలేజీగా మార్చుతాము. మదరాసులో ఆయుర్వేద వైద్య పరిశోధనాలయాన్ని ఏర్పరుస్తున్నాము. కాలేజీలో అదనపు స్థానము కల్పించాము.

"కొత్త రాష్ట్రానికి నీటి వనరులు, డ్రైనేజీ నీటి పారుదలకు ఒక సమగ్రమైన ప్లాను తయారైనది. విశాఖపట్టణంలో వాటర్ వర్క్సును మిలిటరీ అధికారులు వదలివేసుగానే దానిని స్వాధీనం చేసుకుని విశాఖపట్టణం మునిసిపాలిటీకి ఇస్తాము. అందుకయ్యే ఖర్చులలో సగం ప్రభుత్వం భరిస్తుంది.

నీటి వనరులు

"ఇప్పుడున్న పెద్ద ఇరిగేషన్ స్కీము తుంగభద్ర ప్రాజెక్టు ఒకటే. ఇందుకు 1947–48 లో 142 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. ఇందుకు కేంద్రప్రభుత్వం రూ. 28 లక్షల గ్రాంటు ఇచ్చింది. మొత్తం ఖర్చు 116 లక్షలు బడ్జెటులో ప్రత్యేకించాము.

"నిడదవోలులకు కొవ్వూరు నీటివనరులకు రూ. 18 లక్షలు ప్రత్యేకించాము. కృష్ణా [illegible] జిల్లాలలో మురుగునీరు పోయేందుకు [illegible] రూ. 28 లక్షల 60 వేలు ప్రత్యేకించాము.

"మదరాసు [illegible] ప్రాజెక్టు - లోయర్ [illegible] ప్రాజెక్టుకు రూ. 28 లక్షలు ప్రత్యేకించాము. ఈ ప్రాజెక్టు వివరాలన్నీ ఇంకా తయారు కాలేదు. అయినా ఇది అత్యవసరమైనదని బడ్జెటులో చేర్చాము.

"రామపాదసాగరం ప్రాజెక్టు విచారణకు [illegible] కొనసాగించేందుకు నిశ్చయించాము.

రోడ్లు

"రోడ్లు అభివృద్ధికి 5 సం॥ల ప్రణాళికకు తొలుత 28 కోట్ల అంచనావేశాము, తర్వాత అది 12 కోట్లకు తగ్గింది. దేశీయరహదారులకు అయ్యే 2½ కోట్లు కేంద్రం ప్రభుత్వం భరిస్తుంది. మిగతా 9½ కోట్లు రాష్ట్రప్రభుత్వం 5 సం॥ లలో ఖర్చుపెట్టవలసి వుంటుంది. 1947-48 బడ్జెటులో ఇందుకై దాదాపు 150 లక్షలు ప్రత్యేకించాము. ఇందులో 101 లక్షలు కొత్త రోడ్ల నిర్మాణానికి, 49 లక్షలు పాతరోడ్లు రిపేరీలకు ప్రత్యేకించబడింది. కొత్త రోడ్లకు వుంచిన 101 లక్షలలో ఇప్పుడు ఆరంభించిన పనికి 93 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాలి.

"యుద్ధానంతర ప్రణాళికలో సంబంధం లేని రోడ్లు నిర్మాణానికి 35 లక్షలు, రిపేరులకు 2 కోట్లు తీసి వుంచాము. దేశీయరహదారులకు కేంద్ర ప్రభుత్వమిచ్చే గ్రాంటు ఇంకా రాలేదు. కాబట్టి బడ్జెటులో చేరలేదు. అంటే మొత్తం ప్రభుత్వం ప్రత్యక్షంగా రోడ్లకుపెట్టే ఖర్చు 385 లక్షలరూపాయలు. స్థానికసంస్థలకు వేరేగ్రాంటుయివ్వబడతాయి.

మాజీ సైనికుల సౌకర్యాలు

"మాజీసైనికుల కాలనీలకు సంబంధించిన ప్రణాళికలను ప్రభుత్వం ఆమోదించింది. 48 స్కీములను ఆలోచిస్తున్నాము. ఇందులో 12కాలనీలను సరఫరా చేసేందుకు సహకార సంఘాలు ఏర్పడినవి. కేంద్రప్రభుత్వం ఇందుకయ్యే ఖర్చులలో మూడోవంతు (మొత్తంఒక్కొక్కమనిషికి 500 రూ.ఎక్కువ కాకుండా) ఇవ్వడానికి అంగీకరించింది. మదరాసు ప్రభుత్వం తలకు రూ. 1,800 ప్రకారం ఏర్పరచింది. ఇందులో భూమి, నీటివసతి, ఇళ్ళు, వ్యవసాయ పనిముట్లు వగైరా ఖర్చులన్నీ చేరాయి.

"లేబరు కాంట్రాక్టు సొసైటీలు తొమ్మిది పనిచేస్తున్నవి. ప్రభుత్వపు ఇరిగేషన్, రోడ్డు, భవన నిర్మాణపు పనులను ఈ సొసైటీలకు అప్పగించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. మాజీసైనికుల సౌకర్యార్థం రూ. 27 లక్షల 23 వేలు మొత్తం ప్రత్యేకించబడింది ఇందులో కో-ఆపరేటివ్ వర్క్‌షాపుల పెట్టుబడికి రూ. 25 లక్షలు ప్రత్యేకించబడుతూంది.

పరిశ్రమల పెట్టుబడికి ఏర్పాటు

"ఈ రాష్ట్రంలో పరిశ్రమలకు దీర్ఘకాలపు వాయిదాలతో అప్పులివ్వడానికి ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషన్ స్థాపన ఎంతో అవసరం. ఒక కోటి రూపాయల పెట్టుబడితో ఇలాంటి కార్పొరేషను నిర్మించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇందులో మాటికి 52 వంతులు ప్రభుత్వం పెట్టుబడి పెడుతుంది మిగత బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు వగైరాలద్వారా వసూలు చెయ్యాలి. దీనిని జాయింట్‌స్టాక్ కంపెనీగా పెట్టాలా లేక ప్రత్యేక చట్టంతో స్థాపించాలా అనేది ఆలోచిస్తున్నాము. ఇంకా దీనికి సంబంధించిన వివరాలన్నీ తయారుకాలేదు. త్వరలోనే నిర్ణయం జరుగుతుంది. ఇందుకు గాను బడ్జెటులో రూ. 51 లక్షలు ప్రత్యేకించాము.

ప్రధాన పరిశ్రమలు

"ప్రధాన పరిశ్రమలు కొన్నిటిని ప్రభుత్వపరంచేయడానికి-సిమెంటు పరిశ్రమ, సోడా పరిశ్రమలు - ఆలోచిస్తున్నాము. వివరాలింకా తయారుకాలేదు. వీనిని నడిపేందుకుగాను ఇప్పటికి సామకు రూ. 50 లక్షలు ఏర్పరచాము. అంత్యనిర్ణయం తర్వాత జరుగుతుంది.

"మోటారు సర్వీసులను ప్రభుత్వపరం చేసేందుకు మంత్రివర్గకమిటీ పరిశీలిస్తున్నది. కొంతవరకు 30 బస్సులతో మదరాసు పట్టణంలో బస్‌సర్వీసు నడుప నిశ్చయించాము. ఇందుకు బడ్జెటులో రూ. 6 లక్షల 16 వేలు ప్రత్యేకించబడింది. ఆదాయం రూ 8 లక్షల 39 వేలు వస్తుందని అంచనా వేయబడింది."

దోపిడీలు చేయడం పౌరసత్వహక్కు కాదు

సరిహద్దు రాష్ట్రప్రధాని ప్రకటన

పెషావరు, మార్చి 1

సరిహద్దురాష్ట్రంలో ముస్లింలీగ్ వుద్యమం మీద ప్రధానమంత్రి డాక్టర్ ఖాన్‌సాహెబ్ ఈ విధంగా చెప్తున్నారు:

"సరిహద్దు రాష్ట్రంలో పౌరసత్వహక్కులు అంగీకరించబడటంలేదనే ప్రచారం జరుగుతూంది. అదిఅబద్ధం. కాంగ్రెస్ పార్టీ పౌరసత్వాలకై అందరికన్న తీవ్రంగా పోరాడినదే మేమంతా. ప్రజలహక్కులకై విశేషత్యాగాలు చేశాం. ఊరేగింపులు, సభలు, ఉపన్యాసాలు, నినాదాలకుమేమెప్పుడూఅడ్డుచెప్పలేదుతిట్టినా కేసులు పెట్టలేదు. కాని ప్రజలమీద దౌర్జన్యం చేసినా, దుకాణాలు కొల్లగొట్టినా సహించము అల్లాగచేయనీయడం పౌరసత్వహక్కుల్ని రక్షించడం కాజాలదు. మర్దాన్‌లో ఫిబ్రవరి 18 వ పెషావరులో 20 న జరిగిన పనులను ఏ ప్రభుత్వమూ సహించదు."

గ్రీసులో అమెరికా కూడా

జోక్యం కలిగించుకోవాలని బ్రిటన్ కోరిక

వాషింగ్టన్, మార్చి 1

లేబరుప్రభుత్వపు సామ్రాజ్యవాదవిధానం ఫలితంగా బ్రిటన్, మిత్రరాజ్యమైన గ్రీసులో ఒక పెద్ద ఆక్రమణ సైన్యాన్ని ఉంచవలసి వచ్చింది అక్కడి సానిస్టు ప్రభుత్వాన్ని ఇతరవిధాల కూడా బలపరచవలసివచ్చింది. ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో బ్రిటిష్‌ప్రభుత్వానికిది మోయలేని బరువవుతున్నట్లుంది. సానిస్టు గ్రీసు భారాన్ని భరించడంలో వంతు కలపవలసిందని బ్రిటిష్ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వాన్ని కోరింది. గ్రీసులో బ్రిటిష్ పలుకుబడిపోతే తమకు కూడా నష్టమే అని ట్రూమన్, జార్జి మార్షల్ గుర్తిస్తున్నారట

"గ్రీసులోని మీ సేనను తగ్గించవలదు. కావలసిన ఆర్థిక సహాయం చేస్తాం" [illegible] అమెరికా ప్రభుత్వం బ్రిటన్ [illegible] [illegible] కోట్ల డాలర్ల సహాయం [illegible] గురించి ఆలోచిస్తున్నారట.

డచ్చి ఈస్టుఇండీస్‌లో స్వాతంత్ర్యోద్యమ వ్యాప్తి

లండన్, ఫిబ్రవరి [illegible]

డచ్చి ఈస్టు ఇండీస్‌లోని హాల్‌మహేరా దీవుల (ఫిలిప్పైన్సు దీవులకు దక్షిణాన ఉన్నవి) ప్రజలు డచ్చి ప్రభుత్వంపై [illegible] జరిపారని సోవియటు వార్తాసంస్థ టాస్ ప్రకటించింది. అక్కడి డచ్చి [illegible]లను లొంగదీసి, ప్రజలు పరిపాలనాధికారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ స్వాతంత్ర్యోద్యమాన్ని అణచడానికి డచ్చివారు యుద్ధనావలను, సేనలను త్వరత్వరగా పంపుతున్నారట.

బ్రిటిష్ సేనలు పోవాలి

కాంగ్రెసేతరులుకూడ పార్టీలో చేరవచ్చు

కాంగ్రెస్ సోషలిస్టుపార్టీలో 'కాంగ్రెస్' తీసివేశారు

సోషలిస్టు మహాసభ చర్చలు

కాన్పూరు, ఫిబ్రవరి 28

అఖిలభారతకాంగ్రెసుపార్టీ కాన్ఫరెన్సులో పార్టీని ఇకముందు కాంగ్రెసు సోషలిస్టుపార్టీ అనకుండా సోషలిస్టుపార్టీగా మాత్రమే వ్యవహరించడానికి తీర్మానించారు. పార్టీలో సాధారణ సభ్యత్వం రద్దుచేయబడింది ఇంక ముందు సోషలిస్టుపార్టీలో కాంగ్రెసేతరులు కూడా చేరవచ్చునని నిర్ణయించారు. (కాంగ్రెస్‌లో సభ్యులయితేనే కాంగ్రెస్ సోషలిస్టుపార్టీలో చేర్చుకొంటున్నారు, ఇంతవరకూ) సభ్యత్వాన్నిబట్టి రాష్ట్రాలవారీగా ఒకటిమంది, పదిమందివరకూ ఎన్నుకోబడిన సభ్యులతో పార్టీజనరల్‌కౌన్సిల్ ఏర్పరచడానికి, దానికి మహాసభకున్న అధికారాలను ఇస్తూ నిబంధనావళిలో మార్పుచేశారు.

రాజకీయతీర్మానం

మహాసభలో పార్టీనాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ఈ దిగువ రాజకీయ తీర్మానాన్ని ప్రతిపాదించారు:

"1948 జూన్‌లో యావత్తు అధికారం భారతీయులకు ఇచ్చివేస్తామంటూ బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఆశలూ అపాయాలుకూడా కనబడుతున్నాయి. బ్రిటిష్ ప్రభుత్వం ముగింపుకొస్తూందనేది ప్రకటన దేశాన్ని విభజించి, బ్రిటిష్ వాళ్ళు కాలూనుకొనేందుకు భాగాలను మిగిలిస్తూందేయనే భయం.

"భారతదేశంలో అన్నిచోట్లా జాతీయోద్యమం సమానమైన అంతరువులో అభివృద్ధి పొందలేదు. అనేక ప్రదేశాలు వెనకబడివున్నాయి. మతావేశపరుల పలుకుబడిలో వున్నాయి. సంస్థానాధీసుల చేతుల్లో వున్నాయి. వీటన్నింటిలోనేడుఅధికారంలో వున్నవారు కొద్దిగొప్ప బ్రిటిష్ వారిపై ఆధారపడ్డవారే.

బ్రిటిష్ సేనలు తొలగాలి

"ముందు ముందు అధికారం వొప్పచెప్పే వరకూ బ్రిటిష్‌వాళ్ళు ఇక్కడే వుండడంలో ప్రమాదం వుంది. ఆ సందర్భంలో వాళ్ళు దేశంలోని విభేదాల నుపయోగించుకొని తమ ఉనికిని బలపరచుకొనేందుకు ప్రయత్నించవచ్చు. వాళ్ళు ఎంత నమ్మకంగా చెప్పినా, గత కొద్దిమాసాలలో వారు చేసిన పనులు తద్వ్యతిరేకంగా వున్నాయి. మొన్న చేసిన ప్రకటనకూడా జాతీయ వ్యతిరేక శక్తులకు, ప్రజాతంత్ర వ్యతిరేకులకు ప్రోత్సాహం ఇస్తూంది. అందుచేతసార్వభౌమాధికారాలతో సహా అధికారాన్నంతటినీ తాత్కాలిక ప్రభుత్వానికి వొప్పచెప్పి, బ్రిటిష్ ప్రభుత్వం సేనల్ని తొలగించివేయాలి. అల్లా చేయకపోవడం అంటే సాధ్యమైనంతవరకు దేశాన్ని వాదలకుండేటందుకు ప్రయత్నిందమన్నమాటే. అందుచేతనే బ్రిటిష్ ప్రభుత్వం స్వాతంత్ర్యం ఇవ్వడంలేదనీ, సవాలు విస్తారంగా భారత ప్రజలకు ఈ సభ హెచ్చరిస్తూంది. స్వాతంత్ర్య సంపాదనకు ఇతోధికంగా ప్రయత్నించాలని వారిని కోరుతూంది.

"బ్రిటిష్‌వాళ్ళు పెట్టిన గడువు నాటికి దేశంలో అన్నిభాగాలూ స్వతంత్రం పొందేటట్లు ప్రయత్నించాలి. స్వాతంత్ర్యం అంటే ఆర్థిక-సామాజికస్వాతంత్ర్యమేననే విషయం స్పష్టపరచాలి.

సోషలిస్టుల కర్తవ్యం

"మే 16 ప్రకటన యిచ్చిన దుర్బలమైన కేంద్రం కూడా లేకుండా ఈ ప్రకటన మన్నదుతూంది. అందుచేత మన పోరాటం అత్యవసరం అవుతూంది.

"అందుచేత ఈ సభ స్వాతంత్ర్యయోధులందరికీ, అందులోముఖ్యంగావిచ్ఛిన్నశక్తులు బలంగావున్న సంస్థానాలు మొదలగుచోట్లనున్న దేశభక్తులకు జాతీయైక్యతా ప్రచారం ప్రారంభించమని హెచ్చరిస్తూంది.

"మేము మరొక ప్రమాదాన్ని కూడా సూచిస్తున్నాం. జాతీయోద్యమాన్ని బ్రిటిష్ వాళ్ళు ఎదుర్కోలేక దేశాన్ని శకలాలుగా విభజించి మన శక్తిని చెదరగొట్టాలని ప్రయత్నిస్తున్నారు. అందుచేత ఏ ప్రదేశంలోనూ కూడా బ్రిటిష్‌వాళ్ళకు స్థానంలేకుండా చేయాలి, వారికి స్థానం లేకపోయినా దేశం విభజితమైతే లాభంవుండదు. అందుచేత దేశాన్ని ఐక్యపరచాలి.

"బ్రిటిష్‌వారి చేతులనుంచి అధికారం తీసుకొనేది దేశంలోని కష్టజీవుల ప్రభుత్వమే అయేటట్లు సోషలిస్టులు కృషిచెయ్యాలి."

ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ జయప్రకాశ్ ఇల్లాగ అన్నారు:

"వారు చట్టబద్ధపద్ధతులలో స్వతంత్రం వొస్తుందని నమ్మకంలేదు. విప్లవం ఒక్కటే స్వతంత్రాన్ని తెస్తుంది. స్వాతంత్ర్యంలేవడానికనాలుగుపద్ధతులలో మనం పనిచెయ్యాలి. దేశంఅంతటా ఐక్యతాప్రచారం ప్రారంభించాలి. బలవంతంగా పాకిస్థాన్‌లో చేరుస్తే ప్రతిఘటించేటట్లుగా తూర్పు పంజాబ్, పడమటి బెంగాల్ ప్రజలనుతయారుచేయాలి. భారతదేశ విభజన ముస్లిములకే నష్టమని వారికి చెప్పాలి. రాబోయే అధికారం రైతు-కూలీలచేతికి దక్కేటట్లు వారిని సంసిద్ధం చేయాలి"

'42 ఉద్యమం'లోను, 'భారత నావికుల సమ్మె'లోను, 'రషీదాలీ దినోత్సవం'నాడు, 'వియట్ - నామ్ దినోత్సవం'నాడు మరణించిన వారికి సామూహికపు సభలో తీర్మానం చేశారు.

ఇండొనీషియాను చీలదీయడం అసంభవము

పార్లమెంటులో హట్టా ప్రసంగం

మాలాంగ్, మార్చి 1

ఇండొనీషియా తాత్కాలిక పార్లమెంటు సమావేశం ఈవేళ తిరిగి ప్రారంభమయింది సోషలిస్టు పార్లమెంటుకు కమ్యూనిస్టు సోషలిస్టు మొదలయిన ప్రజాపక్షాలనుండి మరి కొంతమంది ప్రతినిధులను నియమించడాన్ని పార్లమెంటు ఆమోదించింది.

రిపబ్లిక్కు ఉపాధ్యక్షుడయినడాక్టరుహట్టా ఈవేళటి సమావేశంలో ఇలా అన్నారు:

"జావాకాకుండా, ఇతర ప్రదేశాల ప్రతినిధుల సంఖ్య ఇప్పుడు మునపటి కన్నా ఎన్నోరెట్లు పెరిగింది. ఇండొనీషియా రిపబ్లిక్కునుండి డచ్చి ఈస్టు ఇండీస్‌లోని ఇతరదీవులను విడదీయడానికి డచ్చివాళ్ళు కుట్రలు పన్నుతున్నారు. అవి ఎప్పటికీ నెరవేరవు. ఆప్రదేశాల ప్రజలందరూ ఇండొనీషియా రిపబ్లిక్‌లో చేరాలని ఉవ్విళ్ళూరుతున్నారు. ఈ ప్రజాకాంక్షయే మనకు విజయం చేకూర్చుతుంది."

నిజమయిన పార్లమెంటు ఎన్నికల అనంతరమే ఏర్పడుతుందన్నారు.

పార్లమెంటులో ప్రముఖ కమ్యూనిస్టు సభ్యుడయిన పాక్ ఆలిమిన్ మాట్లాడుతూ, "ఇండొనీషియా విప్లవోద్యమం, ఆసియా ఖండమంతటా సాగుతూన్న విప్లవోద్యమంలో భాగమే" అన్నాడు.

ఆంగ్లో అమెరికన్ మిలిటరీ కూటమిలో

బెల్జియంను చేర్చే యత్నం

బ్రస్సెల్సు, ఫిబ్రవరి 28

బ్రిటన్, కనడాలతో కలిపి అమెరికా నిర్మించిన సామ్రాజ్యవాద మిలిటరీ కూటమిలో బెల్జియంనుకూడా కలపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బెల్జియం రక్షణశాఖమంత్రి ప్రస్తుతం లండనులో ఉన్నాడు. బెల్జియం ఆయుధబలాలను బ్రిటన్, అమెరికాల స్థాయి ననుసరించి నిర్మించడంగురించి ఇతను సంప్రతింపులు జరుపుతూ వుంటున్నారు. బ్రిటన్, అమెరికా మిలిటరీ బలాల స్థాయి ననుసరించి వుండాలని అమెరికా ఆ రెండుదేశాలతో ఇటీవలనే ఒడంబడిక కుదుర్చుకుంది.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE